సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

మంగళవారం । 13 । ఫిబ్రవరి । 2024



చీనీ టన్ను రూ.18 వేలు
అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.18 వేలు, కనిష్టం రూ.9 వేలు, సరాసరిన రూ.12 వేల ప్రకారం ధర పలికాయి.



టమాట కిలో రూ.13
కక్కలపల్లి మండీలో సోమవారం కిలో టమాట గరిష్ట ధర రూ.13 పలికింది. కనిష్టం రూ.6, సరాసరి రూ.10 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.



జిల్లాలో సోమవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం చలి కొనసాగుతోంది. గాలివేగం స్వల్పంగా పెరిగింది. గంటకు 6 నుంచి 10 కి.మీ వేగంతో గాలి వీచింది.

న్యూస్‌రీల్

ఆధార్‌లో వివరాలన్నీ పక్కాగా ఉండాలి



మాట్లాడుతున్న ఆధార్ స్టేట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్

పుట్టపర్తి అర్బన్: ఆధార్ నమోదులో వివరాలన్నీ పక్కాగా ఉండాలని, ఈ మేరకు సచివాలయాల్లోని ఆధార్ కేంద్రాల నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని ఆధార్ స్టేట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, ప్రాజెక్టు మేనేజర్ జావేద్, గ్రామ/వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి తెలిపారు. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాల్సిన ఆవశ్యకత, తప్పుల్లేని ఆధార్ తయారీపై సోమవారం పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందికి ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2010, 2011లో తొలిసారి ఆధార్ కార్డులు తయారు చేశామని, అప్పట్లో లబ్ధిదారుల వివరాలు, డాక్యుమెంట్లు సరిగా నమోదు కాలేదన్నారు. అందువల్ల ఇప్పుడు ఆధార్‌లన్నీ అప్డేట్ చేస్తూ వివరాలన్నీ సరిచేస్తున్నట్లు తెలిపారు. అలాగే చిన్నారుల వేలిముద్రలు ఇతర వివరాలు అప్డేట్ చేయాల్సి ఉందన్నారు. నూతన జిల్లా ఏర్పడినందున ఇకపై జిల్లాలోని వారికి శ్రీసత్యసాయి జిల్లా అని రావాల్సి ఉందన్నారు. జిల్లాకు సంబంధించి 9 లక్షల మంది ఆధార్‌లు అప్డేట్ చేయాల్సి ఉందన్నారు. తొలుత జిల్లా వ్యాప్తంగా 109 ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 32 కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. మిగతా కేంద్రాలనూ వెంటనే తెరిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తప్పుల్లేని ఆధార్ మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తప్పులు జరిగితే ప్రభుత్వం పెనాల్టీ భరించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, ఈఓఆర్డీ అశోక్‌కుమార్ రెడ్డి, జిల్లాలోని అన్ని సచివాలయాల టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి ఏడాది జైలు



తనకల్లు: కుక్కను కొట్టడంతో పాటు అడ్డుకోబోయిన కుక్క యజమానిపై దాడి చేసిన ఇద్దరికి కదిరి కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు...తనకల్లు మండల పరిధిలోని బీసినివారిపల్లికి చెందిన శేషాద్రి, అతని కుమారుడు వెంకటనారాయణ 2017లో అదే గ్రామానికి చెందిన సూర్యనారాయణకు చెందిన పెంపుడు కుక్కను కొట్టారు. అడ్డుకోబోయిన సూర్యనారాయణపైన దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తనకల్లు పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు రూ.3 వేల జరిమానా, ఏడాది జైలుశిక్షను విధిస్తూ కదిరి కోర్టు సోమవారం తీర్పు చెప్పింది.

కేవీకేకు భూమి సేకరించండి

పుట్టపర్తి అర్బన్: జిల్లా కేంద్రం పుట్టపర్తిలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించాలని స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కేఎస్ జవహర్‌రెడ్డి నుంచి కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. 2023లో జిల్లాకు నూతనంగా కృషి విజ్ఞాన కేంద్రం మంజూరైంది. ఇందుకోసం అవసరమైన భూమి కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి ఆధ్వర్యంలో పలుమార్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. ఈ క్రమంలో సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 60 ఎకరాల భూమిని సేకరించాలని సీఎస్ నుంచి కలెక్టర్‌కు ఆదేశాలు అందినట్లు రమణారెడ్డి తెలిపారు.


పేదలకు గృహమస్తు



ఈమె పేరు సుజాత టైలరింగ్ చేస్తుండగా, భర్త సూరీ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి బత్తలపల్లిలోని తాడిపత్రి రోడ్డులోని జగనన్న లేఅవుట్‌లో ఇంటి స్థలం మంజూరు చేయగా, ఉత్సాహంతో ఇంటి నిర్మాణం ప్రారంభించారు. బిల్లులు సకాలంలో పడటంతో నిర్మాణం పూర్తి చేసుకుని ఇటీవలే గృహప్రవేశం కూడా చేశారు. గత ప్రభుత్వంలో ఇంటి కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకపోయిందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే తమ సొంతింటి కల సాకారమైందని సుజాత ఆనందంగా చెబుతోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును ఎప్పటికీ మరచిపోలేమని చెబుతోంది.



ఈమె పేరు సలీమా. భర్త బాషా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. సొంతిల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లో అష్టకష్టాలు పడేవారు. వైఎస్ జగన్ సర్కార్ సలీమా దంపతులకు బత్తలపల్లిలోని తాడిపత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇల్లు మంజూరు చేసింది. బిల్లులు సకాలంలో అందించడంతో సలీమా దంపతులు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారు. ఇన్నేళ్లకు తమకంటూ ఓ ఇల్లు సమకూరిందని సలీమా సంతోషంగా చెబుతోంది.



ధర్మవరం శివారులోని పోతులనాగేపల్లి జగనన్న హౌసింగ్ కాలనీ

- జిల్లాలో చురుగ్గా ఇళ్ల నిర్మాణం
- పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న సర్కార్
- ఊళ్లను తలపిస్తున్న జగనన్న కాలనీలు
- జిల్లాలో 64 వేల ఇళ్ల మంజూరు
- ఇప్పటికే 18 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి

సాక్షి, పుట్టపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు' పథకం నిరుపేదల పాలిట వరంగా మారింది. సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్ సర్కార్ అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసింది. ఈ క్రమంలో జిల్లాకు 64,029 ఇళ్లు మంజూరు కాగా, ఎందరో నిరుపేదల సొంతింటి కల సాకారమైంది. దీంతో జగనన్న కాలనీల రూపంలో కొత్త ఊళ్లు వెలుస్తున్నాయి. సకల వసతులతో జగనన్న లేఅవుట్లలో ఇళ్లు సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతున్నాయి. ఒక అన్నలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమకు స్థిరాస్తి ఇచ్చారని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ధర్మవరం పట్టణంలోని జగనన్న లేఅవుట్‌లో మొత్తం 12,500 మందికి ఇంటి పట్టాలు ఇచ్చారు.
- బత్తలపల్లి మండలంలో 25 జగనన్న లేఅవుట్లు వేసి 849 మంది పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఆయా లేఅవుట్లలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇలా జిల్లాలోని అన్ని లేఅవుట్లలో నీరు, విద్యుత్ , రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు.

ధర్మవరంలోని పోతులనాగేపల్లి, రేగాటిపల్లి, కుణుతూరు జగనన్న లేఅవుట్లలో 12,500 మందికి ఇళ్లు మంజూరు చేశారు. దాదాపుగా 6,500 ఇళ్లు పూర్తయ్యాయి. ఇందులో 2 వేల మంది గృహప్రవేశాలు చేసి నివాసం ఉంటున్నారు. మిగతా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి.

12.02.2024 నాటికి జిల్లాలో ఇళ్ల నిర్మాణం ఇలా..

జిల్లాలో ఇళ్ల నిర్మాణ వ్యయం	రూ.535 కోట్లు
మౌలిక వసతుల కోసం	రూ.5.70 కోట్లు
కాలనీల సంఖ్య	499
మంజూరైన ఇళ్లు	64,029
నిర్మాణం పూర్తి	18,130
బీబీఎల్ స్థాయి	18,836
బీఎల్ స్థాయిలో	15,881
పైకప్పు వరకు	4,242
పైకప్పు పూర్తయినవి	2,536
నియోజకవర్గాల వారీగా ఇళ్ల మంజూరు ఇలా..	
ధర్మవరం	14,439
హిందూపురం	11,197
కదిరి	4,502
మడకశిర	909
పెనుకొండ	6,741
పుట్టపర్తి	18,736
రాప్తాడు (సీకే పల్లి, రామగిరి, కనగానపల్లి)	7,505

సొంతింట్లో ఉంటున్నాం



గతంలో మేము చిన్న పూరిగుడిసెలో బిక్కుబిక్కుమంటూ జీవితం గడిపే వారం. జగనన్న పుణ్యాన సొంతిల్లు నిర్మించుకోగలిగాం. ప్రభుత్వం సుమారు రూ. 3 లక్షల విలువైన ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మంజూరు చేసింది. అంతే కాకుండా బ్యాంకు నుంచి సున్నా వడ్డీతో మరో రూ.30 వేలు రుణం ఇప్పించింది. ఇప్పుడు సొంతింటిలో దర్జాగా జీవిస్తున్నాం. ఎవరికైనా ఇంతకంటే ఇంకేం కావాలి..? మాకు నీడనిచ్చిన జగనన్న వెంటే ఉంటాం.

– అంజినమ్మ, జగరాజుపల్లి కాలనీ, పుట్టపర్తి మండలం

జగనన్న రుణం తీర్చుకోలేనిది



మాకు అమడగూరు జగనన్న కాలనీలో ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కూడా కట్టించారు. అలాగే జగనన్న కాలనీలో తాగునీరు, కరెంటు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులన్నీ కల్పించారు. దీంతో మాకు పట్నంలో నివాసం ఉన్నట్టుగా ఉంది. నాలాంటి ఎంతో మంది పేదలకు మేలు చేసిన సీఎం జగనన్న రుణం తీర్చుకోలేనిది.

– భారతి, కొత్తపల్లి, అమడగూరు మండలం

ముమ్మరంగా ఇళ్ల నిర్మాణాలు



జిల్లా వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. నిత్యం మండలాల నుంచి నివేదికలు తెప్పించుకుంటున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తున్నాం.

– వెంకటనారాయణ, గృహ నిర్మాణ శాఖ పీడీ, శ్రీసత్యసాయి జిల్లా

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

- ఉమ్మడి జిల్లాలో 107 ఎస్జీటీ, 164 ఎస్‌ఏ, 115 టీజీటీ పోస్టుల భర్తీకి చర్యలు

అనంతపురం ఎడ్యుకేషన్: డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. ఉమ్మడి జిల్లాలో ఎస్జీటీ పోస్టులు 107, స్కూల్ అసిస్టెంట్లు 164, టీజీటీ పోస్టులు 115 భర్తీ కానున్నాయి. 2018 సిలబస్ మేరకే టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్టీ) జరగనుంది. సోమవారం నుంచి ఈనెల 21 వరకూ ఫీజు చెల్లింపునకు గడువు విధించారు. 22 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు. మార్చి 5 నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. మార్చి 15 నుంచి 30 వరకూ ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తారు. రోజూ రెండు విడతలుగా పరీక్షలు ఉంటాయి. ఉదయం 9.30 నుంచి 12 వరకు మొదటి విడత, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల రెండో విడత ఉంటుంది. మార్చి 31న ప్రాథమిక కీ విడుదల చేస్తారు. ఏప్రిల్ 1న అభ్యంతరాలు స్వీకరిస్తారు. 2న ఫైనల్ కీ విడుదల, ఏప్రిల్ 7న డీఎస్సీ ఫలితాలు విడుదల చేయనున్నారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు వయోపరిమితి 44 ఏళ్లు కాగా, రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు ఐదేళ్లు పెంపు, దివ్యాంగులకు మరో 5 ఏళ్లు అంటే 54 ఏళ్ల వయోపరిమితి పెంచారు. ఉపాధ్యాయ పోస్టుల ఎంపిక కమిటీకి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, కన్వీనర్‌గా జిల్లా డీఈఓ వ్యవహరించనున్నారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఏయే సబ్జెక్టులో ఎన్ని ఖాళీలున్నాయనే సమాచారం అధికారంగా వెల్లడించాల్సి ఉంది. నోటిఫికేషన్‌కు వివరాలు https://apdsc.apcfss.in వెబ్‌సైట్‌లో ఉంచారు.

జిల్లాస్పత్రిని పరిశీలించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు



సూపరింటెండెంట్ రోహిల్ కుమార్‌ను అడిగి వివరాలను తెలుసుకుంటున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు

హిందూపురం టౌన్: ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు తుషార్‌మోక్షి, శ్రీక్షిదివాన్ సోమవారం స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రోహిల్ కుమార్‌తో వివిధ వార్డులను పరిశీలించారు. ఆస్పత్రి ఓపీ, ఐపీ, సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఆస్పత్రుల అభివృద్ధి కోసం కేటాయించే నిధులు ద్వారా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారనే అంశాలపై అధ్యయనం చేస్తున్నామన్నారు. హిందూపురం ఆస్పత్రిలో పాటు తెనాలి, పార్వతీపురం ఆస్పత్రులను పరిశీలించి వివరాలను సేకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎంఓ రుక్మిణమ్మ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

- ఆర్థిక చేయూతనిచ్చిన జగనన్నకు అండగా నిలవండి
- మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపు





మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్, చిత్రంలో ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్ సీపీ పురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ, పాల్గొన్న డ్వాక్రా మహిళలు

పెనుకొండ: మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. సోమవారం ఆమె ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్ సీపీ 'పురం' పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతమ్మతో కలిసి పట్టణంలోని మార్కెట్‌యార్డులో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ నెరవేర్చారన్నారు. ఈ ఐదేళ్లలో రెండేళ్లు కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలు మాత్రం ఆపలేదన్నారు. ముఖ్యంగా మహిళల కోసం వివిధ పథకాలు అమలు చేస్తూ ఆర్థిక చేయూత ఇచ్చారన్నారు. ప్రతి బడ్జెట్‌లోనూ ముఖ్యమంత్రి జగనన్న మహిళలకే అగ్రపీఠం వేస్తు, వారి సంక్షేమానికి పాటుడుతున్నారన్నారు. నేడు మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనమన్నారు. భవిష్యత్ తరం బాగుండాలన్నా, మహిళలు సొంతకాళ్లపై నిలబడి కుటుంబాలకు అండగా నిలవాలన్నా మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలన్నారు. ఎన్నికల వేళ మాయమాటలు చెప్పే చంద్రబాబును నమ్మకుండా మరోసారి జగనన్నకు అందరూ మద్దతు పలకాలని కోరారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులతో కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సమావేశంలో కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సునీల్, జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీత, వైఎస్సార్ సీపీ టౌన్, మండల కన్వీనర్లు నాగలూరుబాబు, బోయనరసింహ, ముఖ్య నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు సద్దాం, శేషాద్రి, సింగిల్‌విండో అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ నేమతుల్లా తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు(విద్య) ఆలూరు సాంబశివా రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య




చురుగ్గా 'సిద్ధం'

రాప్తాడు: మండలంలోని ఆటోనగర్ వద్ద 'సిద్ధం' సభకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నెల 18న నిర్వహించనున్న సభలో సీఎం వైఎస్ జగన్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరు సాంబశివా రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా విభాగాల ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. వైఎస్సార్ సీపీలోని అన్ని విభాగాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెల, మేకల సహకార సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహ గౌడ్, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



తిరిగింపులకు వెళ్లి వస్తూ తిరిగిరాని లోకాలకు..

- అగళి సమీపంలో బొలెరోను ఢీకొన్న సిమెంట్ లారీ
- ముగ్గురి దుర్మరణం, 18 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమం
- శోకసంద్రంలో దాసప్పపాళ్యం

అమ్మాజమ్మ, కాంతరాజు, గోవిందప్ప (ఫైల్)



నుజ్జునుజ్జయిన బొలెరోను పరిశీలిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి



కాంతరాజు మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

అగళి/రొళ్ల/మడకశిర: పెళ్లి తిరిగింపులకు వెళ్లిన వారు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. అంతవరకూ పెళ్లి ముచ్చట్లు చెప్పుకుంటూ సంతోషంగా గడిపిన వారు బంధువుల కళ్లముందే కన్నుమూశారు. అగళి సమీపంలో పెళ్లి బృందంతో వెళ్తున్న బొలెరోను సిమెంట్ లారీ ఢీ కొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో 18 మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే.. రొళ్ల మండలం దాసప్పపాళ్యం చెందిన మంజునాథ్‌కు కర్ణాటక ప్రాంతం శిర తాలూకా హుంచ్చగిరేనహళ్లి చెందిన తేజశ్వినికి శిర సమీపాన మరడి గుడ్డ రంగనాథస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వివాహం జరిగింది. సాయంత్రం దాసప్పపాళ్యం గ్రామం నుంచి అమ్మాజమ్మ(33), కాంతరాజు(39), గోవిందప్ప(72)తో పాటు మరో 20 మంది బొలెరో వాహనంలో హుంచ్చగిరేనహళ్లి గ్రామంలోని వధువు ఇంట్లో జరిగిన పెళ్లి తిరిగింపు వేడుకలకు వెళ్లారు. అక్కడ కార్యక్రమం ముగిశాక రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. వీరి వాహనం ఆదివారం అర్ధరాత్రి అగళి మండలం ఇరిగేపల్లి గ్రామం వద్దకు రాగానే మలుపు వద్ద శిర వైపు వెళ్తున్న సిమెంట్ లారీ బలంగా ఢీకొంది. ఈ ఘటనలో అమ్మాజమ్మ, కాంతరాజు, గోవిందప్ప అక్కడిక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఈరక్యాతరాయప్ప, నాగన్న పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరు నిమాన్స్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన గౌరమ్మ, రాఖీ, నరసింహమూర్తి, రాధమ్మ, కమలమ్మ, అక్కమ్మ, సుమక్క, జగన్నాథ్, అనిల్ మరికొందరిని హిందూపురం, తుమకూరు, బెంగళూరు ఆస్పత్రులకు తరలించారు. విషయం తెలుసుకున్న అగళి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను మడకశిర ఆస్పత్రికి తరలించారు. అమ్మాజమ్మ భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ మనోహర్ తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్పీ మాధవరెడ్డి, డీఎస్పీ బాజీ జాన్ సైదా పరిశీలించారు.

శోకసంద్రమైన దాసప్పపాళ్యం..

అమ్మాజమ్మ, కాంతరాజు, గోవిందప్ప మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం దాసప్పపాళ్యానికి తరలించారు. అప్పటికే గ్రామానికి చేరుకున్న మృతుల బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు విగతజీవులుగా వచ్చిన తమవారిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. కాంతరాజు భార్య లావణ్యతో పాటు పిల్లలు చేతు, యతిక్‌గౌడ, అమ్మాజమ్మ భర్త శ్రీనివాస్ రోదన చూపి అక్కడున్న వారంతా కంటతడిపెట్టారు. అనంతరం సాయంత్రమే మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం..

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. మడకశిర ఆస్పత్రిలో అమ్మాజమ్మ, కాంతరాజు, గోవిందప్ప మృతదేహాలకు ఆయన నివాళులర్పించారు. ఆస్పత్రి వద్ద ఉన్న మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. మరోవైపు రొళ్ల జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, నాయకులు దాసప్పపాళ్యం గ్రామానికి చేరుకుని నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.



క్లుప్తంగా

మామిడి చెట్లకు నిప్పు



కాలిపోయిన మామిడి చెట్లు

లేపాక్షి: గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు రాజేయడంతో పచ్చని మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు... లేపాక్షి మండలం కల్లూరుకు చెందిన రైతు నరసింహప్ప తనకున్న ఐదు ఎకరాల్లో ఉపాధి హామీ పథకం కింద మామిడి సాగు చేపట్టాడు. ఈ క్రమంలో పొలం చుట్టు దట్టమైన ముళ్ల కంపను కంచెగా ఏర్పాటు చేసుకున్నాడు. ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు రాజేయడంతో ముళ్ల కంచెతో పాటు పూత, పిందె దశలో ఉన్న దాదాపు 150కి పైగా మామిడి చెట్లు కాలిపోయాయి. ఈ విషయాన్ని సోమవారం ఉదయం గుర్తించిన రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

బీటెక్ ఫలితాల విడుదల

అనంతపురం: జేఎన్‌టీయూ (ఏ) పరిధిలో డిసెంబర్‌లో నిర్వహించిన బీటెక్ రెండో సంవత్సరం ఒకటి, రెండో సెమిస్టర్ (ఆర్–15), (ఆర్–19) సప్లిమెంటరీ, రెండో సంవత్సరం రెండో సెమిస్టర్ (ఆర్–20) సప్లిమెంటరీ, రెండో సంవత్సరం ఒకటో సెమిస్టర్ (ఆర్–15 లాస్ట్‌ఛాన్స్), రెండో సంవత్సరం రెండో సెమిస్టర్ (ఆర్–15 లాస్ట్ ఛాన్స్) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ ఈ.కేశవరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ బి.చంద్రమోహన్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫలితాలను జేఎన్‌టీయూ అనంతపురం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

57 కిలోల వెండి సీజ్

చిలమత్తూరు: మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై కొడికొండ చెక్‌పోస్టులో రూ.45 లక్షల విలువ చేసే 57 కిలోల వెండి సామగ్రిని కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, చిలమత్తూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ గంగాధర్ తెలిపిన మేరకు... బెంగళూరు వైపు నుంచి జిల్లా సరిహద్దులోకి కారును కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. రూ.45 లక్షల విలువ చేసే 57 కిలోల వెండి సామగ్రికి సంబంధించి ఎలాంటి వే బిల్లులు లేకపోవడంతో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు సీజ్ చేశారు. అనంతరం రూ.2.70 లక్షల జరిమానా విధించడంతో తరలింపుదారులు చెల్లించారు. దీంతో సామగ్రిని అధికారులు అప్పగించారు.

రైలు నుంచి జారి పడి యువకుడి మృతి

సోమందేపల్లి: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. రైల్వే పోలీసుల సమాచారం మేరకు... కర్ణాటకలోని గౌరిబిదనూరులో ఆదివారం రాత్రి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కిన ఓ యువకుడు (30) సోమందేపల్లి మండలం నడింపల్లి రైల్వే గేట్ సమీపంలో అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఏదైనా పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తూ ఉంటాడనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. మిస్సింగ్ కేసుల్లో సంబంధీకులు ఎవరైనా ఉంటే సంప్రదించాలని హిందూపురం రైల్వే పోలీసులు కోరారు.

జగనన్నతోనే విద్యా సాధికారత



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి
- వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు

ధర్మవరం: టీడీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన విద్యావ్యవస్థను అధికారం చేపట్టగానే గాడిలో పెట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే విద్యా సాధికారిత సాధ్యమని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ధర్మవరంలో సోమవారం నిర్వహించిన 'విద్యార్థుల సాధికారత జగనన్నతో సాధ్యం' కార్యక్రమం విజయవంతమైంది. కార్యక్రమంలో వేలాదిగా విద్యార్థులు హాజరయ్యారు. ఆర్డీఓ కార్యాలయం నుంచి కాలేజ్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, గాంధీ సర్కిల్, మారుతీ రాఘవేంద్రస్వామి కల్యాణ మంటపం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి హాజరయ్యారు.

భావోద్వేగానికి లోనైన విద్యార్థులు..

సమావేశంలో తొలుత పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. ఉన్నత చదువులకు సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న సాయాన్ని వివరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. గతంలో తమ చదువులకు తల్లిదండ్రులు పడిన కష్టాన్ని వివరిస్తూ కంట తడి పెట్టుకున్నారు. సీఎం వైఎస్ జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న విద్యా వసతి, దీవెన, స్కాలర్‌షిప్‌లు, అమ్మఒడి, నాడు నేడు పథకాలతో తమకు దక్కిన ప్రయోజనాలను వివరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మన బడి నాడు నేడు కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దడమే కాక, కేజీ నుంచి పీజీ వరకూ ఉచితంగా విద్యను అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తామంతా విధేయులమై ఉంటామని పేర్కొన్నారు.

రూ.73 వేల కోట్లు ఖర్చు..

ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో పేదలు, మధ్య తరగతి విద్యార్థుల చదువులకు ఈ నాలుగున్నరేళ్లలో రూ.73 వేల కోట్లను జగన్ సర్కార్ వెచ్చించిందని గుర్తు చేశారు. దేశంలో ఇంత వరకూ ఏ రాష్ట్రమూ అమలు చేయని సంస్కరణలను విద్యా రంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారన్నారు. జగనన్న విద్యావసతి, దీవెన పథకాలతో పేద విద్యార్థుల ఉన్నత చదువుల బాధ్యతను ప్రభుత్వం తీసుకోవడం చరిత్రాత్మకమన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న విద్యా దీవెన కింద రూ.11,900కోట్లు, వసతి దీవెన పథకం కింద రూ.4,720కోట్లు నిధులు వెచ్చించినట్లు వివరించారు. పేద కుటుంబాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దారన్నారు.

టీడీపీ వస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం..

నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలకు మేలు చేయడమే లక్ష్యంగా గతంలో చంద్రబాబు పనిచేశారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పొరపాటున బాబుకు మళ్లీ అధికారం ఇస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థను నామరూపాల్లేకుండా చేస్తాడని హెచ్చరించారు.

1.26 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు..

నిరుద్యోగులకు అండగా జగనన్న సర్కార్ నిలిచిందని కేతిరెడ్డి అన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో 1.26 లక్షల మందికి సచివాలయాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. అంతేకాక పట్టభద్రులైన యువతకు జాబ్‌మేళాలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. యువతకు అన్ని రకాలుగా సాయం అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుంటే మరింత మంది పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వేముల జయరామిరెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అల్లాడి ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు సీలూరి ప్రకాష్, సచివాలయాల కనీ్వనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి కుమార్, చాంద్‌బాషా, సానే నరసింహారెడ్డి, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి, నవీన్, దివాకర్, నాగార్జున, మణి పాల్గొన్నారు.

విద్యుత్ కండక్టర్ చుట్టుకొని ఆటో బోల్తా

- ఒకరి మృతి – నలుగురికి గాయాలు



మృతుడు లక్ష్మన్న

నల్లమాడ: విద్యుత్ కండక్టర్ చుట్టుకుని ఆటో బోల్తాపడిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో నలుగురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు... నల్లమాడ పరిధిలోని నూతన మగ్గాల క్వార్టర్స్ ఎదురుగా రోడ్డు పక్కన విద్యుత్ సర్వీస్ కండక్టర్ లాగే పనులు సాగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం ముదిగుబ్బ మండలం మలకవేమల క్రాస్ నుంచి ప్రయాణికులతో బయలుదేరిన ఆటో మగ్గాల క్వార్టర్స్ వద్దకు చేరుకోగానే డ్రైవర్ అజాగ్రత్తగా వేగంగా పోనివ్వడంతో రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న కండక్టర్ చుట్టుకుని చక్రానికి చుట్టుకుని ఆటో బోల్తాపడింది. డ్రైవర్‌కు ఎడమవైపున కూర్చొన్న ఓడీ చెరువు మండలం కొండకమర్ల గ్రామానికి చెందిన ఎం.లక్ష్మన్న(63) ఆటో కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనతో విద్యుత్ స్తంభం విరిగి పడింది. స్తంభంపై పనిచేస్తున్న జార్ఖండ్‌కు చెందిన కార్మికుడు విశ్వనాథ్‌తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న నల్లమాడ మండలం వేళ్లమద్దికి చెందిన ఆసాది గంగులమ్మ, నల్లమాడ నివాసి ఎం.నారాయణమ్మ, సి.కొత్తపల్లికి చెందిన పీరమ్మ గాయపడ్డారు. క్షతగాత్రులను కదిరి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వేర్వేరు ఆస్పత్రులకు తరలించారు. మృతునికి భార్య లక్ష్మీదేవి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన మనవడికి బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆస్పత్రిలో మందులు తీసుకుని స్వగ్రామానికి వెళుతుండగా ప్రమాదానికి లోనై మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

కలెక్టర్ బంగ్లాలో నగలు చోరీ

పుట్టపర్తి రూరల్: జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు నివాసగృహంలో బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పుట్టపర్తి రూరల్ సీఐ రాగిరి రామయ్య తెలిపిన వివరాల మేరకు... కలెక్టర్ అరుణ్ బాబు శనివారం సెలవుపై తన కుటుంబ సభ్యులను కలవడానికి వెళ్లి.. సోమవారం తిరిగి పుట్టపర్తికి విచ్చేశారు. వారం క్రితం తన ప్రత్యేక గదిలో ఉంచిన కొన్ని ఆభరణాలు కన్పించలేదు. ఇల్లు మొత్తం వెతికినా వాటి జాడ లేకపోవడంతో పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి.. విచారణ చేపట్టాలని ఆదేశించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాల కోసం అన్వేషించారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ బంగ్లా ఉంది. అక్కడ 15 మంది వరకు సెక్యూరిటీ సిబ్బంది, వ్యక్తిగత సహాయకులు, అధికారులు ఉంటారు. అత్యంత భద్రత కలిగిన కలెక్టర్ బంగ్లాలోకి బయటి వ్యక్తులు ప్రవేశించేందుకు అవకాశం లేదనే అభిప్రాయానికి పోలీసులు వచ్చారు. ఆభరణాలు చోరీ చేసిన వారిని త్వరలోనే గుర్తిస్తామని సీఐ రాగిరి రామయ్య, ఎస్‌ఐ కృష్ణమూర్తి తెలిపారు.

ఆరు నెలల జైలు శిక్ష

కదిరి టౌన్: ఆటోను ఢీకొన్న ఘటనలో కారు డ్రైవర్‌కు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన మేరకు... 2018లో కదిరిలోని కుటాగుళ్ల రైల్వే గేట్ వద్ద ఆటోను కారు ఢీకొంది. ఈ ఘటనకు సంబంధించి ముదిగుబ్బ మండలం మంగళమడక గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి ఫిర్యాదు మేరకు కదిరి పోలీసులు కేసు నమోదు చేసి, చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి కదిరి అడిషనల్ జుడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలోకొనసాగుతూ వచ్చిన ఈ కేసు వాదనల్లో తుది తీర్పును ఏజేఎఫ్‌సీఎం ఎస్.ప్రతిమ సోమవారం వెలువరించారు. నేరం రుజువు కావడంతో అమడగూరు మండలం తిమ్మరకుంట్లపల్లికి చెందిన కారు డ్రైవర్ మురళీధర్‌రెడ్డికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు వెలురించారు.

ప్రాణహాని ఉంది... రక్షణ కల్పించండి





అర్జీదారుతో మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి, రక్షణ కోరేందుకు వచ్చిన ప్రేమ జంట

- పోలీసు స్పందనలో ప్రేమ జంట వేడుకోలు

పుట్టపర్తి టౌన్: ఇటీవల కులాంతర వివాహం చేసుకున్న తమకు తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని ఎస్పీ మాధవరెడ్డికి ఓ ప్రేమ జంట విన్నవించింది. తమకు రక్షణ కల్పించాలని వేడుకుంది. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేసి, తమ గోడు వెల్లబోసుకుంది. వివరాలు...

ఓడీచెరువు మండలం ఇనగలూరుకు చెందిన లావణ్య, పవన్‌కుమార్ ఇద్దరూ వేర్వేరు కులాలకు చెందిన వారు. బెంగుళూరులో ఉద్యోగులుగా స్థిరపడిన వీరు కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. మేజర్లు కావడంతో పెళ్లి చేసుకుని అక్కడే నివాసముంటున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు... ఇద్దరూ విడిపోయి స్వగ్రామానికి రావాలని ఒత్తిడి చేయడం మొదలు పెట్టారు. తాము చెప్పినట్లుగా విడిపోకపోతే హతమారుస్తామని బెదిరించడమే కాక, ఆచూకీ కనుగొని తమకు అప్పగించాలంటూ ఓడీ చెరువు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫోన్ లోకేషన్ ఆధారంగా పోలీసులు గాలింపు చేపట్టారని తెలుసుకున్న పవన్‌కుమార్, లావణ్య తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఎస్పీ మాధవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ వర్చువల్ విధానంలో ఓడీ చెరువు పోలీసులను ఆదేశించారు.

'పోలీస్ స్పందన'కు 30 వినతులు..

పోలీసు స్పందనకు వివిధ సమస్యలపై 30 వినతులు అందాయి. ఎస్పీ మాధవరెడ్డి స్వయంగా వినతులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. చట్టపరమైన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, సీఐ సతీష్‌కుమార్, లీగల్ అడ్వైజర్ సాయినాథరెడ్డి పాల్గొన్నారు.

సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- స్పందన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి
- అధికారులకు జేసీ అభిషేక్ కుమార్ ఆదేశం



అర్జీలు స్వీకరిస్తున్న జేసీ అభిషేక్ కుమార్

పుట్టపర్తి అర్బన్: వివిధ సమస్యలపై 'స్పందన'లో అందే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డీఆర్‌ఓ కొండయ్య, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, గ్రామ/వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి తదితరులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై మొత్తం 280 అర్జీలను అందగా, వాటిని ఆయా శాఖలకు పంపారు. గడువులోపు సమస్యలన్నీ పరిష్కరించాలని ఆదేశించారు.

కులగణన వందశాతం కావాలి..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే జిల్లాలో వందశాతం పూర్తి కావాలని జేసీ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం అనంతరం ఆయన.. మండల, డివిజన్ స్థాయి అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో కులగణన సర్వే 92 శాతం పూర్తయ్యిందని, మిగతా 8 శాతం వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. సర్వేపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, మడకశిర మున్సిపాలిటీలు, సోమందేపల్లి, రామగిరి, గుడిబండ, రొళ్ల, అగళి, చిలమత్తూరు మండలాల్లో కులగణన సర్వే వేగవంతం కావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ గోపాల్‌రెడ్డి, డీసీహెచ్‌ఎస్ తిప్పేంద్రనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రషీద్‌ఖాన్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి పద్మమ్మ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామకృష్ణన్, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, డీపీఓ విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు శివరంగప్రసాద్, మోహన్‌రాం, నిర్మలా జ్యోతి, సీపీఓ విజయ్‌కుమార్, పరిశ్రమల శాఖ మేనేజర్ చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

హిందూపురం అర్బన్: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... బెంగళూరు సమీపంలోని బాగల్‌కోట గ్రామానికి చెందిన రాజేంద్ర, పుష్పలత (38) దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో ఒకరికి పెళ్లి చేశారు. ఈ క్రమంలో అక్కడ ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో నాలుగు నెలల క్రితం హిందూపురానికి వలస వచ్చారు. కొంత కాలం తర్వాత పుష్పలత తన చెల్లెలు పూర్ణిమ వద్దకెళ్లారు. అక్కడ పరిస్థితులు సహకరించకపోవడంతో నాలుగు రోజుల క్రితం హిందూపురం చేరుకుని పరిగి బస్టాండ్ సమీపంలో అద్దె ఇంట్లోకి మకాం మార్చారు. అప్పటికే ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తి పెంచుకున్న పుష్పలత సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ హరూన్‌బాషా తెలిపారు.

హిందూపురం పురపాలక సంఘం
"ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం. 467-491/HDP/ASC/2023-24/TO, Dt: 12-02-2024

ASC నిధులు నెం. 34 రూ. 324.85 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 14-02-2024 ఉ॥ 11-00 గం॥లకు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 21-02-2024 సా॥ 3-30 గం॥లకు

బిడ్ తెరిచే తేది : 21-02-2024 సా॥ 4-00 గం॥లకు

గమనిక : ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశాల ప్రకారం ఏవేని మార్పులు చేసిన "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో తెలుసుకోగలరు. తదుపరి వివరములకు "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా:– కమిషనరు, హిందూపురం పురపాలక సంఘం,
ఫోన్ నెం: 9849907408.

సం/– కమిషనరు, హిందూపురం పురపాలక సంఘం

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

ADMISSIONS

■ B.Ed., M.Ed., మేనేజ్‌మెంట్ సీట్లు డిగ్రీ, పీజీ అడ్మిషన్లు ANU & AU నందు బి.ఏ., బీ.కాం, MBA, MCA, PG (All), కె. కుమార్, కమలానగర్, ATP. 9441628081. [A-1579]

REAL ESTATE

SHOPS TOLET

■ అనంతపురము టౌన్, సాయినగర్, జీరో క్రాస్ నందు తూర్పు/దక్షిణం కార్నర్ రోడ్డు గల క్రింద 3 షాపులు/పైన 3 షాపులు హాస్పిటల్స్ / కమర్షియల్ బిజినెస్ కోసం బాడుగకు కలవు. సెల్: 6281267589. [A-1191]

పొలం అమ్మబడును

■ శింగనమల మండలంలో వెస్ట్ నర్సాపురం పొలం, నర్సాపురం నుంచి గురుగుంట్ల రోడ్డుకి ఆనుకొని 2 ఎకరాలు అమ్మబడును. సెల్ : 9398138456. [A-1581]

PLOTS FOR SALE

■ రాప్తాడు NH-44 దగ్గర్లో, సర్వే నెం. 1-1-పార్ట్ : 7, లేఔట్ 10R, 4 సెంట్లు గల 2 ప్లాట్లు (సౌత్ ఫేస్) ప్లాటు నెం. 145 & 146 అమ్మబడును. 9849098209, 9686465637. [A-784551]

FARM PLOTS FOR SALE

■ GOOTY కి సమీపంలో నెలకొల్పిన KGF FARM PLOTS లో కేవలం 20 లక్షలు పెట్టుబడితో విలువైన 20 సెంట్ల FARM PLOT మరియు 80 శ్రీగంధం, ఎర్రచందనం మొక్కల ద్వారా 20 రెట్లు రాబడి పొందండి. మరెన్నో సదుపాయాలు కలవు. సంప్రదించండి : సెల్ : 8328665614. [A-784547]

SERVICES

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647. [V- 6391]

NUMEROLOGY

■ ఎడ్యుకేషన్, బిజినెస్, మనీ, మ్యారేజ్ ప్రాబ్లమ్స్‌తో బాధపడుతున్నారా? చాలా కష్టాలతో మీ జీవితం ఉందా ? మీ పేరు లో చిన్న చేంజ్, remedies తో మీ లైఫ్ ని ఛేంజ్ చేసుకోవచ్చు. Call : 8125933546. [A-1582]

BUSINESS OFFER

■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. 9092692403 [IA-0269]

WANTED

■ అనంతపురములోని పేరుగాంచిన ప్రైవేట్ జూనియర్ కాలేజి నందు పనిచేయుటకు PRO's, Wardens, Telecallers, Incharge లు కావలెను. (Male & Female) 9866117303, 6281158454. [A-7218]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233784]

■ Job Opportunities for only Women. (1) Qualification: P.G.in M.Sc PSYCHOLOGY / SOCIAL SCIENCE, M.S.W / M.A SOCIOLOGY. (2) ANM / GNM (3) B.COM COMPUTERS. CONTACT: 9391788550. [A-1584]

■ ఉద్యోగ అవకాశం : ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగావకాశం. అర్హత : SSC / ఇంటర్ / డిగ్రీ / Age : 30+, శ్యాలరీ + ఇన్సెంటివ్స్, గృహిణులకు అవకాశం. 9963944419. [A-1577]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073 [HA-1223]

■ డైరెక్ట్ జాబ్ 18-30 సం॥ మహిళలు / పురుషులు మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఫ్రీ రూం+ భోజనం+డ్రైవర్లు+మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. జీతం 20,000/-. ఫోన్: 9966310431. [HA-10849]

■ అన్‌లోడర్స్ కావలెను. 8గం॥ డ్యూటీ వయస్సు : 25-45సం॥లు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ కావలెను. మంచి జీతం + ESIC+PF కలవు. 9100028528 [G-1437]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167521]

■ మా కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ పురుషులు కావలెను. Qualification: కంప్యూటర్ నాలెడ్జ్, EXP. కలిగి, 40 సం॥లోపు ఏజ్ కలవారు మాత్రమే. జీతం : 8-9 వేలు. #కమలానగర్, ATP. 9493181828. [A-1576]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రభుత్వ కొలువులే లక్ష్యంగా..


- ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై జగన్ సర్కార్ దృష్టి
- ఇప్పటికే సచివాలయ వ్యవస్థ ద్వారా 1.26 లక్షల మందికి అవకాశం
- తాజాగా విధుల్లో చేరిన గ్రూప్–4 ఉద్యోగులు
- జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన 27 మంది

పుట్టపర్తి అర్బన్: తమ కష్టానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సహకారం తోడవడంతో ప్రభుత్వ కొలువులు దక్కాయని పలువురు యువతీయువకులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్–4 పరీక్షల ఫలితాల్లో అర్హత సాధించిన వారిలో చాలా మంది పేదరికం, వ్యవసాయ అనుబంధ కుటుంబాల నుంచి వచ్చారు. ఈ క్రమంలో వీరంతా సోమవారం తమకు కేటాయించిన మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ విధుల్లో చేరారు. జిల్లాలో 32 మండలాలు ఉండగా 27 మంది జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు పొంది బాధ్యతలు స్వీకరించారు.

నిరుద్యోగం పారదోలేలా...

బాబు వస్తే జాబు వస్తుందన్న నినాదంతో 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు... ఆ తర్వాత ఈ హామీని తుంగలో తొక్కారు. ఐదేళ్లు ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా నిరుద్యోగులకు అండగా నిలుస్తూ వచ్చింది. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో రాష్ట్ర వ్యాప్తంగా 1.26 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించింది. గ్రూప్–4 నోటిఫికేషన్ జారీ చేసి పోటీ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో గ్రూప్–4 ఫలితాలు గత ఏడాది డిసెంబర్ 16న విడుదల కాగా, ఈ ఏడాది జనవరి 26న అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ నెల 1న జిల్లా కలెక్టరేట్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి అర్హులకు సోమవారం పోస్టింగ్ కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం పారదోలేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. నిరుద్యోగులకు ఏదో ఒక ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా వలంటీర్ వ్యవస్థ నుంచి గ్రూప్స్ వరకూ వివిధ దశల్లో నోటిఫికేషన్లు జారీ చేసి, పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి తామంతా రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

ఐఏఎస్ లక్ష్యం



మాది ఓడీచెరువు మండలం గౌరాపురం గ్రామం. నాన్న గంగులప్ప, అమ్మ వెంకటలక్ష్మి వ్యవసాయంతో జీవనం సాగిస్తూ నాతో పాటు ముగ్గురు అన్నలనూ చదివించారు. బీటెక్ పూర్తి చేసిన నేను 2020లో వీఆర్‌ఓగా ఏడాది పాటు పని చేసి మానేశాను. గ్రూప్–4లో మెరుగైన ఫలితాలు సాధించి జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఎంపికయ్యాను. ఐఏఎస్ చేయాలన్నది నా అంతిమ లక్ష్యం. పట్టుదలతో సన్నద్ధమవుతాను.

– సురేష్, జూనియర్ అసిస్టెంట్, బుక్కపట్నం

వలంటీర్‌గా పనిచేస్తూ..



పుట్టపర్తి మండలం పెడపల్లికి చెందిన మా నాన్న ఓబుళరెడ్డి, అమ్మ రత్నమ్మ వ్యవసాయ కూలి పనులు చేస్తూ నన్ను చదివించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వలంటీర్‌గా పనిచేస్తూనే గ్రూప్స్‌కు సిద్ధమయ్యా. జూనియర్ అసిస్టెంట్‌గా అర్హత సాధించాను. ఈ స్ఫూర్తితో గ్రూప్–2కు సిద్ధమవుతున్నా.

– శిరీష, జూనియర్ అసిస్టెంట్, చిలమత్తూరు

చాలా సంతోషంగా ఉంది



మాది ధర్మవరం. నాన్న నారాయణస్వామి ఎల్‌ఐసీ ఏజెంట్, అమ్మ కళావతి టీచర్‌గా పనిచేస్తోంది. ఇంటి వద్దే గ్రూప్స్‌కు సిద్ధమయ్యాను. ఇటీవల వెలువడిన గ్రూప్–4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు అర్హత సాధించాను. చాలా సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో గ్రూప్–1 సాధిస్తా.

– షాలిని, జూనియర్ అసిస్టెంటు, పుట్టపర్తి

KVB Karur Vysya Bank కరూర్ వైశ్యా బ్యాంక్

డివిజనల్ కార్యాలయం, డోర్ నెం.6-8-1250, మొదటి అంతస్తు, ప్రియ టవర్స్, ఎన్జీవోస్ కాలనీ, కె.టి.రోడ్డు, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి - 517501
ఫోన్: 0877-2232169, 2235369, ఇ-మెయిల్: tirupatido@kvbmail.com

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 9(1)తో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] ... 29-02-2024 ... రూ.32,94,441.43 ... [illegible]

బ్రాంచ్ పేరు	ఋణగ్రహీత(లు) పేర్లు	హామీదారు(లు) పేరు	బ్యాంకు వారికి చెల్లించవలసిన బాకీ మొత్తం
ధర్మవరం	వెంకటేష్ యస్.	విశ్వనాథ్ యస్.	13,81,829.84
	మెస్సర్స్ చంద్రప్రభ శారీస్ ఏకైక ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న : శ్రీ విశ్వనాథ్ యస్.	వెంకటేష్ యస్.	10,91,140.46
	మెస్సర్స్ శ్రీ లక్ష్మి [illegible] భాగస్వాములుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వెంకటేష్ యస్., విశ్వనాథ్ యస్., నాగేష్ యస్., లక్ష్మీదేవి యస్., వరలక్ష్మి యస్., లక్ష్మి యస్.	వెంకటేష్ యస్., విశ్వనాథ్ యస్., నాగేష్ యస్., లక్ష్మీదేవి యస్., వరలక్ష్మి యస్., లక్ష్మి యస్.	9,21,471.13
		బకాయి మొత్తం :	32,94,441.43

ఆస్తి	రిజర్వు ధర (రూ.లలో)	ధరావతు (రిజర్వు ధరలో 10%) (రూ.లలో)
ఐటమ్ నెం.1	33,62,000.00	3,36,200.00
ఐటమ్ నెం.2	13,92,000.00	1,39,200.00

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1 : ధర్మవరం, కొత్తపేట, [illegible] డి.నెం.30/215, 240 వద్ద 120 చ.గ.లు లేదా 1080 చ.అ.ల రెసిడెన్షియల్ భూమి [illegible] 1908 చ.అ.ల ప్లింత్ ఏరియాలో నిర్మించిన జి+1 భవనము శ్రీ వెంకటేష్ శిరసాల గారి పేరున కలదు.

ఐటమ్ నెం.2 : ధర్మవరం, కొత్తపేట, [illegible] దగ్గర, వార్డు నెం.-30, సర్వే నెం. 195-1బి1, డి.నెం.30/260 వద్ద 75 చ.గ.లు లేదా 675 చ.అ.ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము శ్రీ విశ్వనాథ్ శిరసాల గారి పేరున కలదు.

[illegible] www.kvb.co.in/Property Under Auction [illegible] https://kvb.auctiontiger.net [illegible]

సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 9(1) మరియు 6(2) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల నోటీసు

[illegible]

తేది : 12-02-2024
ప్రదేశం : తిరుపతి

సం/– అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్